ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023 5
శ్రీ సత్యసాయి





జెండాను ఎగురవేసి గౌరవవందనం చేస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి

జిల్లా సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

- కొత్త జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం
- ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ అధికారులకు



ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించి, శ్రీ సత్యసాయి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. పుట్టపర్తి శివారు ప్రాంతంలోని (శిరసాని హిల్స్) పోలీస్ పెరేడ్ మైదానంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డిలతో కలిసి మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి తన సందేశం ద్వారా తెలియజేశారు.

ఎందరో మహానుభావుల త్యాగం వల్ల దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పారు. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి కల్లూరు సుబ్బారావు, మెళవాయి గోవింద రెడ్డి, పేరూసాహెబ్, కెవి.రామకష్ణా రెడ్డి, ఎగువ వీధి చితంబర రెడ్డి వంటి ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. ఆ మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. అదే స్ఫూర్తితో దేశ, రాష్ట్ర ప్రగతి కోసం మనవంతు కషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో ముందుకు వెళ్తోందని చెప్పారు. సుపరిపాలనే లక్ష్యంగా, స్వచ్ఛమైన అవినీతి రహిత, వివక్షత లేని, పారదర్శక పాలన అందించే దిశగా ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఏర్పాటు అయిన శ్రీ సత్యసాయి జిల్లా భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు ముఖ్యమంత్రి ఈప్రాంతంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాసంక్షేమ పాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివద్ధి పథంలో సత్యసాయి జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, పెనుగొండ ఎమ్మెల్యే శంకరనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా ఛైర్మన్ లక్ష్మీ నరసమ్మ, అగ్రి బోర్డ్ ఛైర్మన్ ఎవి.రమణారెడ్డి, ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎఎస్‌పి విష్ణుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అభివద్ధి ప్రగతిపై ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనను తలకించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకునే విధంగా సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. పోలీస్ డాగ్ రాఖీ భద్రత చర్యల విన్యాసం తదితర కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులకు ఉద్యోగులకు, ఉత్తమ శకటాల ప్రదర్శన, స్టాల్స్, ఎన్‌సిసి, స్కౌట్ పాఠశాలల విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. పుట్టపర్తి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు, ధర్మవరం జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల కదిరి, బుక్కపట్నం డైట్ విద్యార్థులు, ధర్మవరం శ్రీ లలిత నాట్యమండలి కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖ, మత్స్యశాఖ, వ్యవసాయం, ఏపీఎంఐపీ ఉద్యానశాఖ, చేనేత, అగ్నిమాపక, డిఆర్‌డిఎ, మెప్మా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, అటవీ, పశుసంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఇందులో మొదటి ఉత్తమ స్టాల్‌గా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిక కాగా రెండవ స్థానంలో వ్యవసాయం, మూడవ స్థానంలో ఉద్యాన శాఖలు ఎంపికయ్యాయి. శకటాలకు సంబంధించి మొదటి ఉత్తమ శకటంగా డిఆర్‌డిఎ ఎంపిక కాగా, ద్వితీయ స్థానం వ్యవసాయ శాఖ, తతీయ స్థానం హౌసింగ్, నాలుగవ స్థానంలో దిశా- పోలీసు, ఐదవ స్థానంలో విద్యాశాఖకు చెందిన శకటం ఎంపిక అయ్యాయి. ఉద్యాన శాఖ-ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 201 మంది అర్హులైన రైతులకు రూ.174 లక్షల విలువచేసే డ్రిప్, స్ప్రింక్లర్ల పరికరాలు, రూ.127 లక్షల సబ్సిడీతో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.



చెత్త నుంచి సంపద తయారీ శకటం..



పోలీసుల గౌరవవందం స్వీకరిస్తున్న మంత్రి జయరాం



విద్యార్థుల భారీ మువ్వెన్నల జెండా ప్రదర్శన



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులకు జ్ఞాపికల అందజేత



విరాళం అందజేస్తున్న డాక్టర్ హరిప్రసాద్

విగ్రహ ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - కదిరి టౌన్

తనకల్లు మండలం బొంతల పల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటకు వైసిపి నాయకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ విరాళం అందజేశారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ చేతుల మీదుగా రూ.25వేలను ఎంఆర్‌పిస్ నాయకులు అందించారు .ఈ కార్యక్రమంలో.ఎంఆర్‌పిఎస్ కొమ్మెద్ది గంగరాజు, కొండయ్య, అనంద్, మహేష్, రామచంద్ర, రమణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యుత్ ఉద్యోగుల హాకీ పోటీలకు

ధర్మవరం జూనియర్ లైన్‌మెన్ల ఎంపిక

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

కాకినాడలో ఈనెల 22 నుంచి 25 వరకు జరిగే జాతీయ విద్యుత్ ఉద్యోగుల పోటీలకు సత్యసాయి జిల్లా జట్టు తరఫున ఇద్దరు జూనియర్ లైన్మెన్లు ఎంపికైనట్లు ఆలిండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు అధికారులు తెలిపారు. ధర్మవరం పట్టణ విద్యుత్ కార్యాలయంలో జూనియర్ లైన్మెన్లుగా పనిచేస్తున్న హెచ్.షఫిక్‌చ ఎస్ కె. బాబ్జాన్ ఎన్నికయ్యారని చెప్పారు. వీరిని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ జక్కారామకృష్ణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణ తదితరులు మంగళవారం కార్యాలయంలో అభినందించారు.



హాకీ పోటీలకు ఎంపికైన వారిని అభినందిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

తలసేమియా చిన్నారికి యువకుల రక్తదానం



రక్తదానం చేసిన యువకులు

ప్రజాశక్తి బత్తలపల్లి

తల సేమియాతో బాధపడుతూ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న నాలుగు సంవత్సరాల చిన్నారికి హజరత్ ఇమామ్ కాసిం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రక్తదానం చేసి ఆదుకున్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ, రమణమ్మ దంపతుల నాలుగు సంవత్సరాల చిన్నారి తలసేమియాతో బాధపడుతూ బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతుంది. చిన్నారికి రక్తం అవసరం కాగా విషయం తెలుసుకున్న బత్తలపల్లికి చెందిన హజ్రత్ ఇమామే ఖాసిం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మూళ్ల నజురుల్లా,మూళ్ల కాసిం, బాబావలి, లడ్డు ఉస్మాన్, షేక్షావలి తదితరులు చిన్నారి కోసం రక్తదానం చేశారు. దాతలను చిన్నారి దంపతులతో పాటు ఆర్డీటీ సిబ్బంది అభినందించారు.

మహాశక్తి మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని ఉబిచర్ల గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు, మహిళలు మహాశక్తి మినీ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. మహాశక్తి పేరుతో మినీ మేనిఫెస్టోలో విడుదల చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీడీపీ మహిళా అధ్యక్షురాలు గంగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన ఆర్టీసీ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - మడకశిర

హిందూపురం ఆర్టీసీ యూనియన్ నాయకులు నారాయణస్వామి బాబయ్య, హరి తదితరులు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని మంగళవారం కలిశారు. హిందూపురం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నారాయణస్వామి కుమారుని వివాహం సందర్భంగా మాజీ మంత్రి నీలకంఠపురం రఘువీరారెడ్డికి శుభలేఖందించి వివాహ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీని ఆహ్వాన పత్రిక అందజేసి తమ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

వార్డు అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

గోరంట్ల రూరల్ : గోరంట్ల మేజర్ పంచాయతీ 18 వ వార్డు మెంబరుగా వైసిపి మద్దతుతో పోటీ చేస్తున్న ఎర్రన్నగారి నరసింహప్పకు మద్దతుగా వైసిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేజర్ పంచాయతీ పరిధి లో ఉన్న సింగిరెడ్డిపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచి సరోజానాగేనాయక్, ఉప సర్పంచి రాజారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయ రెడ్డి, వైస్ ఎంపీపీ రామలక్ష్మి సత్యనారాయణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా పాల్గొన్నారు

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

గోరంట్ల : మండలంలోని కొత్తపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో సైకిళ్లు పంపిణీ చేశారు. తిరుపతిలో రేడియాలజిస్ట్ గా పనిచేస్తున్న రవిశంకర్ రెడ్డి ఇటీవల మృతిచెందడంతో ఆయన జ్ఞాపకార్థం మండల అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు రూ.12 వేల విలువ గల మైక్రో స్కోప్‌ను అందజేశారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన వాసుదేవ రెడ్డి విద్యార్థులకు 10 సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే మల్లాపల్లికి చెందిన సామాజిక సేవాకర్త మహమ్మద్ విద్యార్థుల కోసం రూ. 15వేల విలువగల క్రీడా సామాగ్రిని అందజేశారు.

- ప్రాజెక్టు పనుల్లో ప్రీక్లోజరే అధికం
- హెచ్‌ఎల్‌ఎంసి పనుల రద్దుతో దినదిన గండం
- ఆగిన ఎంపి దక్షిణ కాలువ, గుంతకల్లు కాలువ పనులు





రద్దైనవే ఎక్కువ..?!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి నాలుగేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టు పనులు చేసిందాని కంటే రద్దయినవే ఎక్కువ. అతి ముఖ్యమైన పనులు కూడా రద్దవడంతో సాగునీరు ముందుకు సాగడం గగనంగా మారుతోంది. జిల్లాకు అత్యంత ప్రధానమైన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ మొదలుకుని అనేక పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. దీంతో నీటి నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. తుంగభద్ర కాలువకు ఎప్పుడు ఎక్కడ గండ్లు పడుతాయోనని భయంభయంగానే అధికారులు పనులు కానిస్తున్నారు.

తుంగభద్ర ప్రధాన కాలువ ఆధునీకరణ రద్దు...

తుంగభద్ర డ్యామ్ నుంచి అనంతపురం జిల్లాకు సాగు, తాగునీటిని అందించే ప్రధాన కాలువ తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ 105 కిలోమీటర్లు కర్నాటకలో పూర్తి చేసుకుని బొమ్మనహల్ మండలంలో జిల్లాకు ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి 84.54 కిలోమీటర్లు జిల్లాలో ఉంటుంది. ఈ కాలువ ప్రస్తుతం 2600 క్యూసెక్కులు ప్రవాహ సామర్థ్యముంది. దీన్ని 4200 క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయించడంతోపాటు కాలువను ఆధునీకరించాలని నిర్ణయించి 2007వ సంవత్సరంలో రూ.458.42 కోట్లతో పనులు చేపట్టారు. క్రాప్ హాలిడే ఏదీ లేకుండా సీజన్ లేని సమయాల్లో అంటే కాలువలో నీరు ప్రవహించినప్పుడు పనులు చేపట్టాలని నిర్ణయించారు. నాలుగు సంవత్సరాల్లో ఈపనులు పూర్తి చేయాలన్నది లక్ష్యం. కాని సకాలంలో పూర్తి కాకుండా ఏటా లక్ష్యాన్ని పెంచుకుంటూపోయారు. 2019 వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీన్ని పూర్తిగా రద్దు చేసింది. అప్పటి వరకు 309.78 కోట్లు ఖర్చు చేసింది. తక్కిన పనులన్నింటినీ రద్దు చేయడమే కాకుండా తిరిగి ఐదు సంవత్సరాలు పని చేయడానికి వీల్లేదన్న నిబంధన కూడా అందులో పెట్టింది. దీంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. గట్లు బలహీనపడి ఉండటంతో ఎప్పుడు ఎక్కడ గండిపడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

హంద్రీనీవాలో తొమ్మిది పనులు

ఇదే తరహాలో హంద్రీనీవా పనుల్లోనూ ప్రభుత్వం తొమ్మిది పనులను రద్దు చేసింది. మొదటి విడతలో తొమ్మిది పనులు, రెండో విడతలో 19 పనులు కలిపి మొత్తం 28 పనులు నడుస్తున్నాయి. వీటి విలువ రూ.3374 కోట్లు. అయితే ఇందులో రూ.1231 కోట్ల పనులు జరిగాయి. తక్కిన 2154 కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనుల్లో తొమ్మిది పనులను ప్రభుత్వం ప్రీక్లోజర్ చేసింది. మొదటి విడతలో ఆరు, రెండో విడతలో తొమ్మిది పనులు ప్రీ క్లోజ్ చేసింది.

మిడ్‌పెన్నార్ దక్షిణ, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ పనులు అమోయమయంలోనే.?

ఇక మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ పనుల పరిస్థితి అదే తీరున ఉంది. మిడ్‌పెన్నార్ డ్యామ నుంచి ఈ కాలువ పొడవు కూడా 84 కిలోమీటర్లు ఉంది. ఈ కాలువ ఆధునీకరణ కూడా రూ.509.158 కోట్లతో చేపట్టారు. ఇందులో రూ.158.13 కోట్ల పని జరిగింది. తక్కన పని జరగలేదు. ఇక ఈ పనులు చేయలేమంటూ కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. ఇక గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ పనులు రూ.234.67 కోట్లతో చేపట్టారు. ఇప్పటి వరకు రూ.176 కోట్ల పనులు చేశారు. ఇక వీరు చేయలేమని చెప్పడంతో పనులు ఆగిపోయాయి. ఇక జిల్లాకు ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టు పనులన్నీ ఎక్కడివక్కడ ఆగిపోయాయి.

స్వాతంత్ర్య దినోత్సవంలో అపశృతి

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి ఓబుల దేవరచెరువు

మండల పరిధిలోని వెంకటాపురం పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ఈ గ్రామంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేస్తూ 11కెవి విద్యుత్ లైను తగిలి ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.ఇందుకు సంబంధించి బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... నల్లగుట్లపల్లి గ్రామం దండ్యాలచెరువు వద్ద జాతీయ గ్రామీణ ఉపాధిలో భాగంగా అమృత్‌సరోవర్ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో జాతీయ పతకాన్ని ఎగురవేయాలని మండల ఉపాధి హామీ అధికారులు అనుకున్నారు. ఇందులో భాగంగా జెండా దిమ్మెను ఏర్పాటు చేసేందుకు దొన్నికోట వారిపల్లికి చెందిన వాల్మీకి వి.ఆంజనేయులు(32) మరో వ్యక్తితో కలిసి అక్కడికి వెళ్లారు. ఆంజనేయులు ఇనుప కడ్డీకి జెండా అతికించి దానిని ఏర్పాటు చేసే క్రమంలో పైకి ఎత్తాడు. అక్కడ ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు జెండాకు ఉన్న ఇనుప కడ్డీకి తగిలాయి. దీంతో షాక్ తగిలి ఆంజనేయులు అక్కడికక్కడే మరణించాడు. మరో వ్యక్తి శంకరరెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ గోపి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కిందకు వేలాడుతున్న 11 కెవి విద్యుత్ వైర్లను నిత్యం చూసిన అధికారులు దానిని గుర్తించకుండా అక్కడ జెండాను ఆవిష్కరణ ఏర్పాటు చేయించాలనుకోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.



మృతి చెందిన ఆంజనేయులు

అధికార పార్టీ కార్యాలయంగా.. మున్సిపల్ కార్యాలయం..!

స్వాతంత్ర్య దినోత్సవం రోజునే రాజ్యాంగ ఉల్లంఘన
మున్సిపల్ కార్యాలయంలో ప్రథమ పౌరురాలికి అవమానం


మున్సిపల్ కార్యాలయంలో వేచిచూస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

ప్రజాశక్తి-హిందూపురం

స్వాతంత్ర్య దినోత్సవం రోజునే హిందూపురం పట్టణ ప్రథమ పౌరురాలికి అవమానం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ రోజున మున్సిపల్ కార్యయలంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసే అధికారం ఉన్న చైర్‌పర్సన్‌ను పక్కన పెట్టి, ఎలాంటి అధికారం లేని పార్టీ సమన్వయ కర్తను ముందుకు తెచ్చి జెండాను ఎగుర వేయించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోనే 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజునే అధికారులు అధికార పార్టీ నేతలకు తలొగ్గి రాజ్యంగ ఉల్లంఘన చేశారు. మున్సిపల్ అధికారులు తమ స్వామి భక్తిని చాటుకోవడం కోసం మున్సిపల్ కార్యలయాన్ని వైసిపి కార్యాలయంగా మార్చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ జెండా ఎగర వేయాడానికి కార్యాలయానికి వచ్చి సుమారు గంటకు పైగా వేచి చూశారు. అధికారులు అప్పటి రాక పోవడంతో ఫోన్ చేసి రావాలని పిలిచినా ఎవరు పలక పోగ, కనీసం ఒక చైర్‌పర్సన్‌కు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదు. దీంతో అమె కార్యాలయం నుంచి అవమాన భారంతో వెళ్లి పోయారు. చైర్‌పర్సన్ వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న అధికారులు కార్యాలయానికి చేరుకున్నారు. వెనువెంటనే జెండా ఆవిష్కరణకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అధికార పార్టీ ఇన్‌చార్జ్ దీపిక తన వర్గ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కమిషనర్ చైర్‌పర్సన్‌కు సమాచారం ఇచ్చి రావాలని పిలవడానికి ప్రయత్నం చేశారు. అయితే కొంత మంది కౌన్సిలర్లు కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు చేసేది ఏమి లేకా చేతులెత్తేశారు. వైస్ చైర్మన్‌తో సహా కొంత మంది కౌన్సిలర్లు ఇన్‌చార్జి దీపిక తో జెండాను ఎగర వేయించారు. ఈ విషయం బయటకు రావాడంతో ఒక బిసి మహిళ ఇన్‌చార్జ్‌గా ఉన్నా నియోజక వర్గంలోనే మరోక బిసి మహిళకు గుర్తింపు దక్కడం లేదని పుర ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌ను అడిగితే ఉదయం 8.30 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశామని, చైర్‌పర్సన్ ముందుగా వచ్చి తమ బంధువుల్లో ఎవరికో బాగాలేదని వెళ్లి పోయారని అన్నారు. ఈ విషయంపై చైర్‌పర్సన్ ఇంద్రజ మాట్లాడుతు తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబందించి ముందుగానే కార్యాలయానికి వస్తున్నామన్నారు. ప్రతి ఏడాది తరహాలోనే ఈ ఏడాది కార్యాలయానికి వచ్చానని చెప్పారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఇతర అధికారులకు ఫోన్ చేస్తే ఎవరు స్పందించలేదన్నారు. దీంతో ఇతర ప్రాంతాల్లో జరిగే వేడుకల్లో పాల్గొనాల్సి ఉండడంతో వెళ్లి పోయానన్నారు. అధికార పార్టీలో ముదిరిన వర్గ పోరు స్వాతంత్ర్యం రోజున మరోసారి బహిర్గమైంది.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి దీపిక


భర్త ఇంటిముందు నిరసన వ్యక్తం చేస్తున్న దీప

భర్త ఇంటి ముందు భార్య నిరసన

ప్రజాశక్తి - పరిగి

అనారోగ్యం, రేచీకటి ఉన్న భార్య తనకు వద్దని వ్యక్తి ఆమెను వదిలేడయంతో బాధితురాలు తన భర్త ఇంటిముందు నిరసనకు దిగింది. పరిగి మండలం కోడిగేనహళ్లి దామోదర్ కాలనీలో మంగళవారం చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబందించిన వివరాలు... మండలంలోని కోడిగేనహళ్లికి చెందిన తులసిరామ్ 2019 సంవత్సరంలో దీప అనే మహిళను వివాహం చేసుకున్నాడు. అయితే ఆమె అనారోగ్యంతో బాధపడుతుండడంతో భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులు దీపను వేధింపులకు గురిచేశారు. అయితే ఈ వేధింపులనను కుమార్తె ద్వారా తెలుసుకున్న తండ్రి ఆమెను తన సొంత ఊరు సోమందేపల్లికి తీసుకెళ్లారు. ఇదే అదునుగా భావించిన తులసిరాం కుటుంబ సభ్యులు ఆమెను వదిలించుకోవాలని ఉద్దేశంతో కోర్టు ద్వారా విడాకులకు దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె జీవిత పరిణామాలను గమనిస్తూ మనోవేదనకు గురైన ఆమె తల్లి వెంకటలక్ష్మి మనస్థాపానికి గురై అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మనోవేదనతో తన తండ్రి సైతం అనారోగ్యంతో ఉండటంతో దీప తన మెట్టినింటికి వెళ్లాలని నిశ్చయించుకుంది. మంగళవారం సోమందేపల్లి నుండి తన భర్త తులసిరామ్ ఉన్న ఇంటి వద్దకు చేరుకుని తన మామ గంగాధర్‌తో తన భర్త కావాలని అడగింది. దీంతో వారు దీపను బయటకు పంపి ఇంటికి తాళం వేసుకున్నారు. అయినప్పటికీ దీప తన భర్తను తనకు అప్పగించాలని ఇంటి ముందు కూర్చుని నిరసన తెలిపింది. ఈ సంఘటనపై పోలీసులకు సమాచారం రావడంతో విలేజ్ కానిస్టేబుల్ సుకన్య ఆమె తండ్రికి సమాచారం అందించి స్టేషన్‌కు తీసుకెళ్లారు.

చీనీచెట్లు నరికివేత

ప్రజాశక్తి బత్తలపల్లి

తాడిమర్రి మండలం మర్రిమాకులపల్లిలోని రైతులకు చెందిన చీనీచెట్లను గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నరికివేశారు. గ్రామానికి చెందిన చిన్న గంగన్న కుమారుడు మల్లికార్జున పొలంలో సాగు చేసిన చీనీతోటలోని 23 చీనీచెట్లను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు కరెంట్ రావడంతో మోటార్లు ఆన్ చేయడానికి మల్లికార్జున చీనీచెట్లను నరికి వేసి ఉండటాన్ని గమనించాడు. సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్ఐ టీవీ శ్రీహర్ష సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు


నరికివేసిన చీనీచెట్టు

కర్నాటక మద్యం పట్టివేత

ధర్మవరం టౌన్ : పట్టణంలో కర్నాటక మద్యం రవాణా చేయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్టు వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి అరెస్టు వివరాలను సిఐ వెల్లడించారు. పట్టణంలోని సిద్దయ్యగుట్ట బస్టాండ్ సమీపంలో గుజ్జలపోతలయ్య అక్రమంగా కర్నాటక మద్యం అమ్ముతున్నట్టు సమాచారం రావటంలో సిఐ తన సిబ్బంది చెన్నమయ్య, దివాకర్, ప్రసాద్నాయన్‌తో కలసి వెళ్లి గుజ్జల పోతలయ్యను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్దనుండి 30 కర్నాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

టీడీపీ యాప్‌లో మడకశిరకు ఏ గ్రేడ్

మడకశిర : తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన టిడిపి యాప్‌లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మడకశిర నియోజకవర్గం ఏ గ్రేడ్ సాధించిందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలోని బాలాజీ నగర్ లో తెలుగుదేశం పార్టీ బూత్, క్లస్టర్, యూనిట్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని అన్నారు. మహాశక్తి పథకం ద్వారా మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు పార్థసారథి రెడ్డి, విశ్రాంత ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ మల్లికార్జున, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, గణేష్, కుమారస్వామి, మద్దనకుంటప్ప, దాసి రడ్డి, మనోహర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్ సాబ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

మాజీ మంత్రిని కలిసిన ఎంపీ

మడకశిర : మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డిని హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ కలిశారు. నీలకంఠాపురంలోని మాజీ మంత్రి రఘువీరారెడ్డి స్వగృహంలో రఘువీరారెడ్డిని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి తమ సోదరుని కుమారుని వివాహానికి రావాలని ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్, వాయుపుత్ర డెవలపర్స్ నరసింహారెడ్డి, వైసిపి నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'మహాశక్తి' వాహనాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి

మడకశిర: తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం వాహనాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కర్నూలు నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మంగళవారం ప్రారంభించారు. కర్నూల్ నియోజకవర్గం ఇంచార్జ్ టీజీ భరత్‌తో కలిసి మహాశక్తి వాహనాన్ని ప్రారంభించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేద్దాం

పెనుకొండ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పనిచేద్దామనికాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర దళిత అధ్యక్షులు సాకే శంకర్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు పాలసముద్రం నరసింహులు, జిల్లా నాయకులు విశ్వనాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగాధర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాకే శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశ, రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోరంట్ల లక్ష్మీనారాయణ, న్యాయవాది లక్ష్మీనారాయణ, నిషార్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

కదిరి టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని రాణిపేట స్కూల్ నందు మహాత్మా గాంధీ విగ్రహానికి సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు జనార్ధన, కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి తిరుపాలు, నరసింహమూర్తి, సూరి, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సంబరాలు

బత్తలపల్లి : వాలంటీర్లు వ్యవస్థ ఏర్పాటు చేసి నాలుగేళ్లు అయిన సందర్భంగా మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయంలో వాలంటీర్లు సంబరాలు చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ప్రతి పంచాయతీలో పది మందికి పైగా ఉపాధి పొందుతున్నారన్నారు. వాలంటీర్లు వ్యవస్థను ఏర్పాటు చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తరున్‌కుమారెడ్డి, నరేంద్రరెడ్డి, ప్రసాద్, ఈశ్వరరెడ్డి, మురళీధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన


పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను ఏరువాక శాస్త్రవేత్త రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం మంగళవారం పరిశీలించారు.ఈసందర్భంగా వారు పంటసాగు, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా పంట నమోదు యాప్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామ కౌన్సిలర్ లింగాల భాస్కర్ రెడ్డి, బాబు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఆహ్వానించి అవమానపరిచారు..

పాఠశాల ముందు జెడ్పీటీసీ నిరసన

ప్రజాశక్తి రొద్దం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తనను ఆహ్వానించి అవమానపరిచారని జెడ్పీటీసీ పద్మ అక్కలప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె పాఠశాల ముందు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రొద్దం జెడ్పీహెచ్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా తనతోపాటు ఎంపీపీ చంద్రశేఖర్, మేజర్ పంచాయతీ సర్పంచి రూపను ఆహ్వానించారని చెప్పారు. ఈ వేడుకలకు తనను పిలిచి ప్రోటోకాల్ ప్రకారం తనకు కనీస గౌరవం ఇవ్వకుండా అవమాన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొన్న తహశీల్దార్ అనంతచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఎస్ఐ నాగస్వామి అక్కడ చేరుకొని జెడ్పీటీసీతో మాట్లాడారు. గత సంవత్సరం వేడుకలకు తనను ఆహ్వానించలేదని, అంతేకాకుండా ఈ సంవత్సరం పిలిసి అవమానపరిచారని జెడ్పీటీసీ విమర్శించారు. ఆమెకు జరిగిన అగౌరవానికి ఉపాధ్యాయులు క్షమాపణ కోరారు. ఈ కార్యక్రమం అక్కులప్ప, సి నారాయణ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఈశ్వర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగామండలంలోని చిన్నమంతూరు ఎంపియుపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తనను ఆవమానించారని దళిత ఎంపిటిసి భర్త వాపోయారు. కార్యక్రమానికి తనను ఆహ్వానించి కనీస సభా మర్యాదలు పాటించలేదని విమర్శించారు. ఈ విషయంపై కెపిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు విరాళం అందజేసిన వ్యక్తిని అవమానించడం సరికాదని అన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న జెడ్పీటీసీ

అభివృద్ధి అంటే ఏంటో చేసిచూపుతా : పల్లె

ప్రజాశక్తి ఓబుల దేవర చెరువు

2024 లో జరిగే ఎన్నికల్లో తాను విజయం సాధించి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అనిమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడానికి శ్రీ సత్య సాయి బాబా. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ రత్నాకర్ చలవే అని అన్నారు. తానే జిల్లాను తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మౌలిక వసతులు ఎందుకు కల్పించలేక పోయారని ప్రశ్నించారు. తాను ఓడిపోయినప్పటికీ నియోజకవర్గంలో ప్రజలను అంటిపెట్టుకుని ఉన్నానని ఓడినా గెలిచినా తనకు ప్రజల క్షేమమే ముఖ్యమని స్పష్టం చేశారు. అంతేగాని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాదిరి గొప్పలు చెప్పుకోవడం తనకు అలవాటు లేదని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడికెళ్లిన గతంలో తాను చేసిన అభివృద్ధే కన్పిస్తోందని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక చేసింది ఏమీ కనబడలేదన్నారు. తనపై తప్పుడు కేసులు బనాయించారనిఈ కేసులకు తాను భయపడనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, కన్వీనర్ జయచంద్ర, నిజాం, డాక్టర్ జాకీర్ అహ్మద్, అంజినప్ప, షబ్బీర్, చాంద్ బాషా, షఫీ, మా భాష ,ఇర్షాద్, బడిశం రామాంజి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

తురకలాపట్నం పాఠశాలలో 77అడుగుల జాతీయజెండా ప్రదర్శన

ప్రజాశక్తి రొద్దం

మండలంలోని తురకలపట్నం పాఠశాలలో 77 అడుగుల జాతీయజెండాను ప్రదర్శిఃచారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందన బెనారస్ యూనివర్సిటీ రిటైర్డ్ హిందీ ప్రొఫెసర్ కృష్ణ కులకర్ణి, శ్రీధర్, రొద్దం గ్రామానికి చెందిన లోకేష్ గుప్తా ఆధ్వర్యంలో 77 అడుగుల జాతీయ జెండాను తురకల పట్నం పురవీధులలో గ్రామస్తుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఉన్నత,ప్రాథమిక పాఠశాల, విద్యార్థులు, టీచర్లు, పద్మావతి, సర్పంచ్ భర్త నరేంద్ర,స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కేపీ శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామస్తులు నంజి రెడ్డి, శివయ్య, యూత్ అసోసియేషన్ లీడర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉత్తమ సేవలకు సత్కారం


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న డిఎంహెచ్ఒ ఎస్వీ కృష్ణారెడ్డి


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న డిఇఒ మీనాక్షి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలో పలువురు జిల్లా ఉన్నతాధికారులకు మండల స్థాయి అధికారులకు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందజేశారు. మంగళవారం స్థానిక శిరసాని హిల్స్ పెరేడ్ మైదానంలో మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్, అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదుగా 36 మంది జిల్లా స్థాయి అధికారులకు అవార్డులను ప్రధానం చేశారు. వీరితోపాటు పెరేడ్ గ్రౌండ్లో ప్రతిభ కనబరిచిన ఎన్సిసి గ్రూపులకు, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాలకు జిల్లాలోని వివిధ పాఠశాలలు కళాశాలలు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి రెవెన్యూ అధికారి భాగ్యలక్ష్మి , జిల్లా గణాంకాల అధికారి విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు, హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, మైక్రో ఇరిగేషన్ అధికారి సుదర్శన్, పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల, జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్వీ కృష్ణారెడ్డి, జిల్లా కోపరేటివ్ మరియు ఆసుపత్రుల సేవల అధికారి జిల్లా కో-ఆపరేటివ్ ఆస్పత్రి విభాగపు అధికారి తిపేంద్ర నాయక్, జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్, డిఆర్‌డిఎ పీడీ నర్సయ్య, జిల్లా వెల్ఫేర్ శివరంగ ప్రసాద్‌ను సత్కరించారు. అదేవిదంగా ఎస్టీ వెల్ఫేర్ మోహన్ రామ్, బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మల జ్యోతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లక్ష్మీ కుమారి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చంద్రమౌళి రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్ బాషా, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, జిల్లా టూరిజం ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి రామకృష్ణ, జిల్లా సమాచార శాఖ అధికారి వేలాయుధం, జిల్లా విపత్తుల శాఖ అధికారి హేమంత్ రెడ్డి, చీఫ్ కోచ్ ఉదయ భాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సంజీవయ్య ,జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ గోపాల్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రషీద్ ఖాన్, విద్యుత్ శాఖ అధికారి మోసస్, జిల్లా నోడల్ అధికారి టి శివారెడ్డి, పర్యావరణ వాతావరణ కాలుష్య నియంత్రణ నియంత్రణ బోర్డ్ అధికారి కిషోర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ హిందూపూర్ రోహిత్ కుమార్, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నను సన్మానించారు. పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణయ్య, వీరితో పాటు పలు శాఖలలో ప్రతిభ కనబరిచిన మండల స్థాయి అధికారులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

డిఆర్‌డిఎ పీడీకి ఉత్తమ అవార్డు

మడకశిర : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా డిఆర్‌డిఎ పీడీ నరసయ్య ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ అరుణబాబు చేతుల మీదుగా ఉత్తమ అవార్డును నరసయ్య అందుకున్నారు. నరసయ్య మడకశిర నియోజకవర్గం లోని మారుమూల ప్రాంతం అమరాపురం మండలం గౌడనకుంట గ్రామానికి చెందినవారు. నరసయ్య అవార్డును అందుకోవడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రొద్దం తహశీల్దార్‌కు ఉత్తమ అధికారిగా అవార్డు

రొద్దం : మండలంలోని పలువురు అధికారులు ఉత్తమ అధికారులుగా అవార్డులు పొందారు. తహశీల్దార్ అనంతచారి పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ చేతులు మీదుగా మంగళవారం అవార్డు అందుకునానరు. అదేవిధంగా మండల సర్వేయర్ మైనుద్దీన్ మంత్రి జయరాం చేతులు మీదుగా అవార్డు అందుకొన్నారు. అదేవిధనగా మండలంలోని ఎంఆర్‌సిలో పని చేస్తున్న మనోహర్, రాజు, తదితరులు ప్రశంస పత్రాలు అందుకొన్నారు.

ఉత్తమ జిల్లా అధికారిగా డీఈవో

కొత్తచెరువు : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా డిఇఒ మీనాక్షి జిల్లా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా ఎంపికయ్యారు. మంగళవారం పుట్టపర్తిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహించినందున తనకు అవార్డు వచ్చిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డిఇఒకు అవార్డు రావటం పట్ల డీఈవో కార్యాలయ ఏడీలు నాగరాజు, రామకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఎస్ఐగా లింగన్న: ఉత్తమ ఎస్ఐగా కొత్తచెరువు ఎస్ఐ లింగన్న అవార్డు అందుకున్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కొత్తచెరువు సచివాలయంలో పనిచేస్తున్న విఎఎగా రెడ్డప్ప అవార్డును అందుకున్నారు వ్యవసాయ శాఖ సిబ్బంది ఆయనను అభినందించారు.

అవార్డు గ్రహీతలకు అభినందనలు

బత్తలపల్లి : మండలంలో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులకు ప్రభుత్వం నుంచి ఆవార్డులు రావడంతో వారిని పలువురు అధికారులు, నాయకులు అభినందించారు. తహశీల్దార్ యుగేశ్వరిదేవికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్‌కు ఉత్తమ ఉద్యోగులుగా ఆవార్డులను ప్రదానం చేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం చేతులు మీదుగా వారు ఆవార్డును అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారికి ఏపీ కురుబకార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

పలువురికి అవార్డులు

పరిగి : మండలంలోని పలువురు అధికారులకు ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డులు అందజేశారు. ఎస్ఐ నరేంద్ర, కొడిగెనహళ్లి పంచాయతీ సెక్రెటరీ నారాయణస్వామి ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా రెవెన్యూ శాఖ ద్వారా అందించే డివిజన్ స్థాయి ఉత్తమ అవార్డుల ఎంపికకు ఆరుగురు మండల స్థాయి అధికారులు ఎంపికయ్యారు. తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ శోభ, ఎస్ఎన్ విఆర్ఒ ఊటకూరు ప్రమీల, ఊటకూరు విలేజ్ సర్వేయర్ సంధ్య, బిఎల్వో కాలువపల్లి వెంకటలక్ష్మి, ఎలక్షన్ ఆపరేటర్ కృష్ణమోహన్ ప్రశ్నాపత్రాలను అందుకున్నారు.

నిస్వార్థ సేవకు అరుదైన గౌరవం


గోరంట్ల రూరల్ : విధి నిర్వహణలో నిస్వార్థ సేవ కు అరుదైన గౌరవం లభించింది, 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ సేవలకుగాను ఉత్తమ ప్రశంసాపత్రాలనుఎస్పీ ఎస్ వి. మాధవ రెడ్డి సమక్షంలో మరియు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,మంత్రి గుమ్మనూరు జయరామ్ చేతుల మీదుగా పెనుగొండ డీఎస్పీ హుసేన్ పీరా, గోరంట్ల సిఐ సుబ్బరాయుడు, ఎఎస్ఐ ధనంజయ రెడ్డి, కానిస్టేబుల్ జి. వెంకటేష్ అందుకున్నారు.

ఉత్తమ వైద్యురాలిగా నీరజ

హిందూపురం : హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో గైనకాలిస్టుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నీరజ ఉత్తమ వైద్యురాలిగా ఎంపికైంది. మంగళవారం పుట్టపర్తిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. తన సేవలను గుర్తించి అధికారులు తనను గౌరవించడం సంతోషంగా ఉందని డాక్టర్ నీరజ అన్నారు. ఉత్తమ వైద్యురాలు నీరజను మెడికల్ సుపరిటెండెంట్ రోహిల్ కుమార్‌తో పాటు తోటి వైద్యులు అభినందించారు.


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న భగర్భజల వనరుల శాఖ ఏడీ రాజశేఖర్‌రెడ్డి



సబ్‌కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రొద్దం తహశీల్దార్


ఉత్తమ వైద్యురాలిగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ నీరజ

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


మడకశిరలో జెండా వందనం చేస్తున్న 'గుండుమల'


పెనుకొండలో విద్యార్థుల ప్రదర్శన


జెండా ఆవిష్కరణలో కదిరి ఎమ్మెల్యే, తదితరులు

ప్రజాశక్తి మడకశిర

77 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి జెండా ఎగరవేశారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి నీలకంఠాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా వందనం లో పాల్గొన్నారు. సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ మల్లికార్జున రెడ్డి పతాకావిష్కరణ చేశారు. రంగాపురంలోని శ్రద్ధ ఇంటలెక్చువల్ పాఠశాలలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పతాక ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా జెండావందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

అగళి : మండలంలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవవేడుకలను నిర్వహించారు. జిల్లా పరిషత్, ఎంపిపి, కెబిజిబి, మోడల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.

రొద్దం : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తహాశీల్దార్ అనంత చారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఎస్ఐ నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కె. కార్తీక్ జాతీయ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా డివిజన్ లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డి ఎస్ పి కార్యాలయంలో డిఎస్పి హుస్సేన్ పీరా మువ్వన్నెల జెండా ను ఎగురవేశారు.నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శంకర్ నారాయణ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఆల్ ఆంధ్ర డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఎజిపి ఎం. భాస్కర్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. టీడీపీ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు జీవీపీ నాయుడు, రామకృష్టప్ప తదితరులు జాతీయ జెండా ను ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండా ను ఎగురవేశారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, హైకోర్టు న్యాయవాది శివరామకష్ణ తదితరులు దేశ నాయకుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదే విధంగా పట్టణంలోని ప్రగతి, గ్లోబల్ జెన్ విద్యాసంస్థలలో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద విద్యార్థుల చేపట్టిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం గ్లోబల్ జెన్ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత దేశ గొప్పతనాన్ని, దేశ నాయకుల త్యాగాలను పాఠశాలల కరస్పాండెంట్ శ్రీనివాసులు పిల్లలకు వివరించారు.

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండల పరిధిలోని ఎర్రదొడ్డి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేమన ప్రభుత్వ పాఠశాల, కదిరి మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ ఉర్దూ హైస్కూల్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మదరస ఆవరణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో ఎమ్మెల్యే సిద్దా రెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ నాజీమున్నిష సాదిక్, కమిషనర్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద మంగళవారం 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు కుర్లి జయచంద్ర రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కే రమణారెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

పుట్టపర్తి రూరల్: ఐక్యత తో భవితకు బాట వేద్దామనిజూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. ఈ జడ్జి మాట్లాడుతూ న్యాయవాద స్వయం ప్రతిపత్తిని వివరిస్తూ అందులో న్యాయవాదులు భాగస్వాములు కావడం హర్షణీయమని అన్నారు. పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో న్యాయవాదులు వెంకటరమనప్ప రహమాన్ ఎన్ శ్రీనివాసులు రాజేంద్రప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎంతోమంది త్యాగదనుల ఫలితమే భారత దేశ స్వతంత్రానికి మూల కారణమని జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎస్పీ క్యాంపు కార్యాలయంలో .జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఎఆర్ డిఎస్పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు

ధర్మవరం టౌన్ : ధర్మవరంలో 77 వస్వాతంత్ర్య దినోత్సవేడుకల సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డీవో తిప్పేనాయక్. కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్లలక్ష్మీ, వైస్ చైర్మన్లు షేక్ షంషాద్ బేగం, జయరామిరెడ్డి, కమిషనర్ బండిశేషన్న, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ పోలీస్టేషన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లో సిఐలు సుబ్రమణ్యం,రాజా, ఆర్టీసీ బస్టాండ్ డిపోలో డిపోమేనేజర్ మోతీ లాల్ నాయక్ , ఎన్జీవో హోంలో నాయకులు,సబ్ జైలులో సూపరింటెండెంట్ బ్రహ్మంరెడ్డి, సెబ్ కార్యాలయంలో సెబ్ సీఐ లక్ష్మీదుర్గయ్య, ప్రభుత్వ, పాఠశాలలు కళాశాలలో జాతీయ జెండాను ఆయా పాఠశాలలు, కళాశాలల హెచ్ఎం, ప్రిన్సిపాళు ఆవిష్కరించారు.

కొత్తచెరువు : మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద మూడు రంగుల జెండాను ఎగరవేశారు డీఈవో కార్యాలయం వద్ద డీఈవో మీనాక్షి జెండాను ఆవిష్కరించారు.

గాండ్లపెంట : మండలంలోనిప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడులకలను ఘనంగా నిర్వహించారు.

రొళ్ల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. రెవిన్యూ కార్యాలయంలో ఇన్ఛార్జి తహాశీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కవిత రంగి గౌడు, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటరమణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ అనంతరాజు జెండాను ఎగరవేశారు

గోరంట్ల: పట్టణంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఆయా పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, జెడ్పీటీసీ జయరాం నాయక్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

లేపాక్షి : మండలం పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారులు దేశ నాయకులు వేషధారణలో ఆకట్టుకున్నారు.

ఓబుల దేవర చెరువు : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్ మస్తాన్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెడ్ ఫక్రుద్దీన్, వశిష్ట హైస్కూల్ కరెస్పాండెంట్ శివ శంకర్ రెడ్డి ,రెయిన్‌బో హై స్కూల్ కరెస్పాండెంట్ జయసింహారెడ్డి జెండాను ఎగరవేశారు.

బత్తలపల్లి : భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు.

పరిగి : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సబితా ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు.

బుక్కపట్నం : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నంబుల పూలకుంట : మండలంలోనిప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కస్తూరిబా బాలికల కళాశాల వద్ద ప్రిన్సిపల్ సునీత కుమారి జెండాను ఎగురవేశారు.

తలుపుల : మండల వ్యాప్తంగా మువ్వన్నెలజెండా రెపరెపలాడింది. విద్యార్థులు దేశ నాయకుల వేషాలతో ర్యాలీలు నిర్వహించారు.

గుడిబండ : మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు.

కదిరి టౌన్ : పట్టణంలోని శ్రీ షిర్డీసాయి హై స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి, కరస్పాండెంట్ పసుపులేటి సురేష్ కుమార్ జెండాను ఎగురవేసారు.

పుట్టపర్తి క్రైమ్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఓబుళపతి వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సత్య సాయి విద్యాసంస్థల్లో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, పుఢా కార్యాలయంలో చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ, పాఠశాలల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్టు కస్పాండెంట్ సురేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఒ మీనాక్షి, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు జండా ఎగరవేసి జాతీయ నాయకుల పోరాటాలను సేవలను స్మరించుకున్నారు.

హిందూపురం : పట్టణంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసిపి కార్యాలయం వద్ద, మున్సిపల్ కార్యలయం, వివిధ పాఠశాలల్లో వైసిపి ఇన్‌చార్జ్ దీపిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ శ్రీకంఠపురం, ఆజాద్ నగర్ తదితర ప్రాంతాలలో ఉన్నా పాఠశాలలతో పాటు వివిధ సచివాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పాంచజన్య పాఠశాలలో అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నంద కుమార్, ఎఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, సుపరిటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు షేక్ అబ్దుల్ రజాక్, సతీష్, శశికళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సువర్ణ భారతీ జూనియర్ కళాశాల వ్యవస్థపక అద్యక్షులు, ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి ఆద్వర్యంలో కళాశాల విద్యార్థులు వెయ్యి అడుగుల త్రివర్ణ పతాన్ని పురంలో ప్రదర్శించారు. స్థానిక జిల్లా అదనపు కోర్టు ఆవరణంలో ఎడిజె కంపల్లె శైలజ, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మిలు జెండాను ఆవిష్కరించారు.


పుట్టపర్తిలో సాంస్కృతిక కార్యక్రమం


జెండా ఎగురవేస్తున్న ధర్మవరం ఆర్డీవో



హిందూపురంలో వెయ్యి అడుగుల జెండా ప్రదర్శన



పరిగి తహశీల్దార్ కార్యాలయంలో జెండా పండుగ